TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 341 | మంగళవారం 24 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు?

- తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్
- కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం
- ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ
- అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు
- అసత్య ప్రచారాలు చేయొద్దు..
- గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్

వివరాలు 2లో..



తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయటకు తరలిస్తామని తెలిపారు. ఈరోజు(సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నా మని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

## ఘోర ప్రమాదం: మాగంటి గోపినాథ్ కుమార్తెలకు గాయాలు



హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జూబ్లీహిల్స్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో పెద్ద కుమార్తె పరిస్థితి విషమంగా ఉండగా, రెండో కుమార్తె చికిత్స పొందుతున్నారు. నిన్న(ఆదివారం) అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు ప్రయాణిస్తున్న కారు, ముందు వెళ్తున్న (డీసీఎం) వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. మాగంటి గోపినాథ్ కుమార్తెలు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఉన్నారు.

## బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య.. సీఎంపై కిషన్‌రెడ్డి ధ్వజం




సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేరని చెప్పుకొచ్చారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.

## కోర్టు ధిక్కరణను ఉపేక్షించేది లేదు.. తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై హైకోర్టు ఆగ్రహం..





తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని గత ఏడాది ప్రభుత్వానికి, ఫైనాన్స్ సెక్రటరీకి హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. అయినా కూడా బకాయిలు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. నేడు (సోమవారం) వ్యక్తిగతంగా విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఫైనాన్స్ సెక్రటరీకి గతంలో హైకోర్టు ఆదేశించింది.

## క్షిపణిపై శాంతి సందేశం.. ఇజ్రాయెల్ పైకి ప్రయోగించిన ఇరాన్..




## పశ్చిమాసియాలో కోటి మంది భారతీయుల రక్షణ చర్యలు: ప్రధాని



పశ్చిమాసియాలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. సోమవారం లోక్‌సభను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారని.. యుద్ధక్షేత్రంలో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని తెలిపారు. పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయుల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఇందులో 24 గంటల పాటు కంట్రోల్‌రూమ్‌లు, హెల్ప్‌లైన్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఇప్పటివరకు 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా వెనక్కు వచ్చారని ప్రధాని తెలిపారు. ఇక, పశ్చిమాసియాతో భారత్ కు లోతైన వ్యాపార సంబంధాలున్నాయని మోడీ చెప్పారు. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందని తెలిపారు.

## బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు: హరీశ్ రావు

**హైదరాబాద్:**

బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో పెట్టారని తెలిపారు. కానీ, ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించారని ధ్వజమెత్తారు. మూడో పంటకు రైతు బంధు ఇవ్వాలని అడిగిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాజఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేల చొప్పున రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే.. రైతు భరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. రెండో బడ్జెట్‌లో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు.



## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు



ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు.

వార్త 2లో

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్



# మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు?:

### తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్

### కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం

### ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ

### అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు

### అసత్య ప్రచారాలు చేయొద్దు..

### గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయటకు తరలిస్తామని తెలిపారు. ఈరోజు(సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నా మని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

#### అసత్య ప్రచారాలు చేయొద్దు..

పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు



వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

#### ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం..

మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు.

అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

#### వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి..

హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఘోర ప్రమాదం: మాగంటి గోపినాథ్ కుమార్తెలకు గాయాలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జూబ్లీహిల్స్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో పెద్ద కుమార్తె పరిస్థితి విషమంగా ఉండగా, రెండో కుమార్తె చికిత్స పొందుతున్నారు. నిన్న(ఆదివారం) అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు ప్రయాణిస్తున్న కారు, ముందు వెళ్తున్న (డీసీఎం) వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. మాగంటి గోపినాథ్ కుమార్తెలు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఉన్నారు. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

#### డీసీఎంను ఢీకొన్న కారు..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న ట్రూ (తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ) సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు వస్తుండగా నార్సింగి సమీపంలో ఈ ఘటన జరిగింది. రోడ్డుపై ముందు వెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ఉన్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో మొత్తం ముగ్గురు ఉన్నారు. అందులో మాగంటి గోపీనాథ్ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

#### క్షతగాత్రుల పరిస్థితి..

ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. రెండో కుమార్తె స్వల్ప గాయాలతో క్షేమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులను వెంటనే గచ్చిబౌలిలోని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అక్కడ వారికి అత్యవసర వైద్య చికిత్స కొనసాగుతోంది.

#### పోలీసుల ప్రాథమిక దర్యాప్తు..

నార్సింగి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. కారు అతివేగం కారణంగానే నియంత్రణ కోల్పోయి డీసీఎంను ఢీకొట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి తిరిగి వస్తున్న సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది.

## బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య.. సీఎంపై కిషన్‌రెడ్డి ధ్వజం

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్భంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేరని చెప్పుకొ చ్చారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.

#### ప్రతిపక్షాలకు ఆ హక్కు లేదా..?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సహా సీనియర్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్న అభద్రతాభావానికి అద్దంపడుతోందని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆగ్రహించారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా..? లేక పోలీస్ బలగాలతో పాలిస్తున్నారా..? అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించాలనుకోవడం ప్రభుత్వ భ్రమ మాత్రమేనని చెప్పుకొచ్చారు. అరెస్టులు, లాఠీచార్జీలతో ప్రజాసమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అణచివేయలేరని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కోర్టు ధిక్కరణను ఉపేక్షించేది లేదు.. తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై హైకోర్టు ఆగ్రహం..

హైదరాబాద్,

తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని గత ఏడాది ప్రభుత్వానికి, ఫైనాన్స్ సెక్రటరీకి హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. అయినా కూడా బకాయిలు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. నేడు (సోమవారం) వ్యక్తిగతంగా విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఫైనాన్స్ సెక్రటరీకి గతంలో హైకోర్టు ఆదేశించింది.నేడు కోర్టుకు వ్యక్తిగతంగా ఫైనాన్స్ సెక్రటరీ హాజరు కాకపోవడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రోజు విచారణకు హాజరు కావాల్సిందేనని సెక్రటరీని హైకోర్ట్ ఆదేశించింది. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున ఆయన హాజరు కాలేకపోయారని ప్రభుత్వం




తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు స్పందిస్తూ.. 'ఈరోజు అర్ధరాత్రి వరకు కోర్టు హాలులోనే ఉంటాము. వ్యక్తిగత హాజరుకు ఎట్టి పరిస్థితుల్లో మినహాయింపు ఇచ్చే ప్రసక్తి లేదు. ఏడాది క్రితమే బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చాము'..'కోర్టు ధిక్కరణ కింద నోటిసులు ఇచ్చి ఆరు నెలలు అయింది. ఈ కాలంలోనే పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు మరణించినట్లు వార్తలు వచ్చాయి. అసెంబ్లీ సమావేశాలు ఉన్నట్లు ఆర్థిక శాఖ కార్యదర్శికి ముందే తెలుసు కదా ?. ముందే న్యాయస్థానం అనుమతి తీసుకోవాల్సి ఉండేది. కోర్టు ధిక్కరణ అంశాలను ఉపేక్షించేది లేదు' అని స్పష్టం చేసింది.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని వారిని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. 2023 ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బరిలోకి దిగి గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కోరారు. దీనిపై స్పీకర్ విచారణ చేపట్టకపోవడంతో.. వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ విచారణ జరిపి.. ఎవరూ పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫారమ్ తీసుకుని ఎంపీగా దానం నాగేందర్ ఎన్నికల్లో పోటీ చేశారని బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తీసుకున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలంటూ కోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

## క్షిపణిపై శాంతి సందేశం.. ఇజ్రాయెల్ పైకి ప్రయోగించిన ఇరాన్..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ నగరంలోని కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. పలు ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడింది. యుద్ధం ముగించాలని కోరుతూ స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ ఇరు పక్షాలకు ఇటీవల విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఆ శాంతి సందేశాన్ని క్షిపణులపై అంటించి మరీ, వాటిని ఇజ్రాయెల్ పైకి ఇరాన్ ప్రయోగించింది. ఇరాన్ మీడియా విడుదల చేసిన ఓ వీడియోలో ఐఆర్‌జీసీ అధికారి ఒకరు క్షిపణిపై స్టిక్కర్లు అంటిస్తున్నట్టు కనబడుతోంది .ఇరాన్‌పై దాడి సమర్థనీయం కాదని, ఇది అమానవీయ చర్య అని, వెంటనే యుద్ధాన్ని ముగించాలని ఇటీవల స్పెయిన్ ప్రధాని సాంచెజ్ వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ప్రస్తావిస్తూ.. 'నిస్సందేహంగా, ఈ యుద్ధం చట్ట విరుద్ధం మాత్రమే కాదు.. అమానుషం కూడా. ధన్యవాదాలు ప్రధానమంత్రి గారూ' అని రాసి ఉన్న స్టిక్కర్‌ను క్షిపణిపై అంటించి ఇజ్రాయెల్ పైకి ప్రయోగించారు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్

హైదరాబాద్,

శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతిఏటా హైదరాబాద్‌లో వైభవంగా శ్రీరా ముని శోభాయాత్రను నిర్వహిస్తారు. ఈ సారి కూడా శోభయాత్రను నిర్వహిం చేందుకు సన్నాహాలు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశం అయ్యారు. నగరంలో శ్రీరాముని శోభయాత్రలో నిర్వాహకులు కొన్ని నియమాలను తప్పకుండా పాటించాలని చెప్పారు.సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'శ్రీరామ నవమి ఉత్సవ కమిటితో సమన్వయ సమావేశం నిర్వహించాం. 16 ఏళ్లుగా శోభయాత్ర సమర్థవంతగా, విజయవంతంగా జరుగుతుంది. ఈ సారి కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తాం. అందరి సహకారంతో ఈ యాత్రను ప్రశాంతంగా సాగేల ఏర్పాట్లు చేస్తున్నాం. శోభాయాత్ర కమిటీ కొన్ని విషయాలను మా ముందు ఉంచారు.. వాటిని పరిశీలిస్తాం' అని ఆయన వెల్లడించారు.'అలానే ప్రభుత్వ, పోలీస్ శాఖ తరపు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం. శోభాయాత్రకు సుమారుగా 3000 మంది పోలీసులు భద్రత విధుల్లో ఉంటారు. చైన్ స్నాచింగ్, ఇతర ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్స్‌ను, షీ టీం(రాష్ట్రవ ఎఖుఎం)లను మోహరిస్తాం. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లతో పర్యవేక్షిస్తాము . ఈ యాత్ర సాగే మార్గాలు సీసీ టీవీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరంతర నిఘాని కొనసాగిస్తాం. గతేడాది వెహికల్ బ్రేక్‌డౌన్ కారణంగా శోభాయాత్ర నెమ్మదించింది. ఈసారి అలాంటి సమస్యలు లేకుండా శోభాయాత్రను అనుకున్న సమయానికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం' అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

## మహిళలకు ఏటా రూ. 40వేల ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ:

2027లో జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే స్త్రీ పెన్షన్ పథకం కింద నిరుపేద మహిళలకు ఏటా రూ. 40,000 ఆర్థిక సహాయం అందిస్తామని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తెలిపారు. సోమవారం లక్నోలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వారికి మరింత స్వయంప్రతిపత్తిని కల్పించడంపై తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత లక్ష్యంగా గతంలో అమలులో ఉన్న పథకాలను తిరిగి ప్రారంభించడం, అలాగే కొత్త పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలు ఒక కీలక భాగమని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి వారి పురోగతి అత్యంత ముఖ్యమని యాదవ్ అన్నారు. మహిళలను గౌరవించేందుకు, వారికి అండగా నిలిచేందుకు 'రాణి లక్ష్మీబాయి' వంటి గత పథకాలను తిరిగి తీసుకురావాలని తమ పార్టీ యోచిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలకు సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని కల్పించే దిశగా కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళా సాధికారత కీలక పాత్ర పోషిస్తుందని యాదవ్ పేర్కొన్నారు.






భారతమాతకు ధ్యాస విముక్తి కలిగించే పోరాటంలో..!!
తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు..!!
విప్లవ వీరులకు జోహార్లు..!!
భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు
అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సందర్భంగావారికి..ఘన నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ

# దూలపల్లి అటవీ అకాడమీలో ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు..!!









దూలపల్లి తెలంగాణ అటవీ అకాడమీలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక విభాగం ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సీ. సువర్ణ, రాజా బహదూర్ వెంకట రామరెడ్డి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..!!ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, అవి మన జీవనానికి పునాదిగా పేర్కొన్నారు. గాలి, నీరు, ఆహారం, జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. “వృక్షో రక్షతి రక్షితః” అనే సూక్తిని ఉటంకిస్తూ చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని తెలిపారు. పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా అడవులు తగ్గిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా విస్తృతంగా మొక్కలు నాటుతోందని, వాటి సంరక్షణపై కూడా సమానంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క, ప్రతి కుటుంబం ఒక చెట్టు పెంచాలని పిలుపునిచ్చారు..!!అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సువర్ణ మాట్లాడుతూ అడవులు మానవ జీవితానికి విడదీయలేని భాగమని, మన మనుగడకు అవే జీవనాధారమన్నారు. సహజ అడవులను సృష్టించాలంటే వందల సంవత్సరాలు పడుతుందని, అవి ప్రకృతి ఇచ్చిన అమూల్య వరమని తెలిపారు. అగ్నిప్రమాదాలు, వన్యప్రాణుల ముప్పు, ఆక్రమణల మధ్య అడవులను కాపాడటం పెద్ద సవాల్‌గా మారిందన్నారు. అడవుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, అటవీ సిబ్బంది అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు..!!ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు కీలకమని తెలిపారు. అడవుల సంరక్షణలో ఫ్రంట్‌లైన్ సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు..!!ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ పర్యావరణంపై అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి రోజు పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమని తెలిపారు. ల్యాండ్‌స్లైడ్స్, వాతావరణ మార్పులు, వరదల వంటి పరిణామాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రకృతిని కాపాడితేనే అది మనలను కాపాడుతుందని అన్నారు. పోలీస్ అకాడమీలో ఎన్విరాన్‌మెంట్, క్లైమేట్ చేంజ్ అంశాలపై ప్రత్యేక కోర్సులు నిర్వహించాలని సూచించారు..!!అటవీ-పోలీస్ అకాడమీల మధ్య ఎంఓయూ..!!ఇదే సందర్భంగా దూలపల్లి తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ (టీజీఎస్‌ఎఫ్‌ఏ) మరియు హిమాయత్ సాగర్‌లోని రాజా బహదూర్ వెంకట రామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ (ఆర్‌బీవీఆర్‌ఆర్) మధ్య శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సంయుక్త శిక్షణ కార్యక్రమాలు, శిక్షణ సామగ్రి, ఫ్యాకల్టీ మార్పిడి చేపడతారు. ట్రైనీలకు పరస్పర శిక్షణ అవకాశాలు కల్పించి, శాస్త్రీయ, సాంకేతిక సమాచారాన్ని పంచుకోవడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించనున్నారు. సమన్వయం కోసం సంయుక్త అకాడమిక్ బోర్డు ఏర్పాటు చేయనున్నారు..!!ఈ సందర్భంగా అడవుల, వన్యప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అకాడమీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రధాన ముఖద్వారం, స్విమ్మింగ్ పూల్, కేఫెటేరియా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు..!!ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) వినయ్ కుమార్, పీసీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ (అడ్మిన్) ఎస్.జే. ఆశ, సీసీఎఫ్ (క్యాంప్) క్షితిజ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రేఖాభాను, గంగిరెడ్డి తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు..!!

## చెక్కుల పంపిణీ







అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వివరించిన ప్రకారం--- తొర్రూరు మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ.16,94,000 మంజూరు చేయబడింది. అదేవిధంగా తొర్రూరు పట్టణానికి 9 చెక్కుల ద్వారా రూ.3,26,500 అందించారు. దేవరుప్పుల మండలానికి చెందిన 44 చెక్కులకు సుమారు రూ.17,30,500 మంజూరు చేయగా, కొడకండ్ల మండలంలోని 34 మంది లబ్ధిదారులకు రూ.9,60,000 అందజేశారు.పాలకుర్తి మండలానికి చెందిన 95 చెక్కుల ద్వారా రూ.33,96,000 మంజూరు కాగా, రాయపర్తి మండలంలోని 66 చెక్కులకు రూ.25,70,500 అందించారు. పెద్దవంగర మండలంలోని 31 మంది లబ్ధిదారులకు రూ.9,74,000 మంజూరు చేయబడింది.మొత్తంగా 323 చెక్కుల ద్వారా రూ.1,18,52,000 విలువైన సీఎం సహాయనిధిని ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప ఆధారంగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈరోజు తొర్రూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ గోశాల వారికి తొర్రూర్ప్రా.నా.నా 1984/1985 -10ప్త బ్యాచ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో 60,116/గోశాలకు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెదగాని సోమన్న గారు మరియు కల్లూరి నాగేంద్ర చారి గారు మాట్లాడుతూ మన మిత్రులు ఏ కార్యక్రమం తలపెట్టిన ముందుగా ఆ గోమాత యొక్క ఆశీస్సులు పొందుటకు ఆ గోమాతను పూజిస్తూ మన వంతుగా ఎంతో కొంత ఆ గోవులకు సహాయ సహకారాన్ని అందిస్తూ మనతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ గోవులను పూజిస్తూ గోమాత యొక్క ఆశీస్సులు పొందాలని ప్రతి ఒక్కరూ గోమాత కోసం ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందిస్తే మన ముందు తరాలకు అ గోమాత యొక్క ఆశీస్సులు ఉంటాయని అంతేకాకుండా ఆ దేవదేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మన యందు మన పిల్లల యందు ఉంటాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో మిత్రులు తంగిరాల శ్రీనివాసరావు కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి పెండెం రమేష్ చిట్యాల వెంకన్న మాచర్ల శంకర్ మడిపెద్ది కొమురయ్య మడిపెద్ద సోమయ్య దీకొండ వెంకటయ్య ముత్తినేని రాజమల్లు దురుసోజు నాగేశ్వరరావు అనుమాండ్ల కుశలవరెడ్డి కే వెంకటరమణ జన్నపురెడ్డి అశోక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది






చిట్యాల మండల ,
సర్పంచుల ఫోరం అధ్యక్షుడు”, “ శ్రీ
కాటం వెంకన్న” గారిని , అభినందించిన
అడ్వకేట్, శ్రీమతి గాద గీత.

చిట్యాల మండల సర్పంచులఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది. తదుపరి చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలను చైతన్యం చేయుటకు భారత రాజ్యాంగం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం కోసం లీగల్ టీముగా మేము అవగాహన సదస్సులు పెట్టుటకు పూర్తిగా సహకరించమని కోరడం జరిగింది. నేటి యువత మద్యానికి డ్రగ్స్ కి అలవాటు పడి తమ యొక్క విలువైనటువంటి జీవితాలను వృధా చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను అడియాశలు చేస్తూ బాధ్యతారాహిత్యంగా మారుతున్న యువతకు విద్య పైన అవగాహన సదస్సులు కల్పించుటకు సహకరించమని కోరడం జరిగింది. ముఖ్యంగా మహిళా చట్టాల పైన పోక్సో యాక్ట్ పైన అవేర్నెస్ కల్పించడం కోసం మేము చేయు కార్యక్రమాలకు పూర్తిగా సహకరించమని కోరడం జరిగింది. మేము అడిగిన ప్రతి అంశం పైన మండల స్థాయిలో ప్రతి గ్రామంలో తప్పకుండా సభలు సమావేశాలు ఏర్పాటు చేసి విద్యారంగం పైన పూర్తి అవగాహన కల్పిస్తూ రాజ్యాంగం పైన చట్టాల పైన అవగాహన కల్పించుటకు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో నాతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ సేవాసమితి జిల్లా నాయకులు జి ఎల్ స్వామి మరియు యువజన నాయకులు, గోకుల నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు
.

మీ సోదరి శ్రీమతి,
గాదే గీత అడ్వకేట్,







దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రాణాలను సైతం అర్పించిన విప్లవ వీరులు
భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల
లివర్ధంతి సందర్భంగా వారికివే నా యొక్క ఘన నివాళులు
బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే

అన్వేషణ నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# బహుళ ధ్రువ ప్రపంచం



ఏకపక్ష విధానాలు ఇకపై సాగవని, బహుళ ధ్రువ ప్రపంచం దిశగా కలిసికట్టుగా సాగాలన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సమావేశం సందేశం ముదావహం. ఏడేళ్ల అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చైనా పర్యటన.. సరికొత్త ఆశలకు, అవకాశాలకు తెరలేపింది. చైనా, రష్యాలతో సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు బాటలు వేసింది. ప్రపంచ దేశాలపై సుంకాలంటూ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టిన ట్రంప్%ౌ% రష్యా నుంచి చమురు కొనుగోలుపై నానాయాగీ చేస్తూ భారత్‌పై ప్రతీకార సుంకాలు విధించడం, చైనాతో కూడా ఈ విషయంలో తెగేదాకా లాగి%ౌ% చివరకు వెనక్కితగ్గడం లాంటి అమెరికా ఏకపక్ష వైఖరులకు చెంపపెట్టు. ఆధిపత్య ధోరణులను విడనాడాలని, వివిధ దేశాల సార్వభౌమత్వాన్ని, హక్కులను పట్టించుకోకుండా ఏకపక్షంగా తీసుకునే చర్యలకు చెల్లుచీటీ పలకాలని తియాన్‌జిన్‌లో రెండు రోజులపాటు జరిగిన ఎస్‌సిఒ డిక్లరేషన్ పిలుపునివ్వడం సముచితం. ట్రంప్ పాక్‌ను ఆకాశానికెత్తుతుండగా%ౌ% పాక్ సమక్షంలోనే పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడంతోపాటు చనిపోయిన, గాయపడిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం, ఇటువంటి వాటికి కుట్ర పన్నే వారిని, అమలుచేసే వారిని, మద్దతిచ్చేవారిని చట్టం ముందు నిలపాలన్న తియాన్‌జిన్ సదస్సు తీర్మానం అభినందనీయం.

గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని, మానవతా సంక్షోభాన్ని ఖండించడంతోపాటు పాలస్తీనాకు న్యాయమైన, సమగ్రమైన పరిష్కారం కనుగొనడమే పశ్చిమాసియాలో శాంతికి ఏకైక మార్గం. పాక్‌లో తీవ్రవాద దాడులు, ఆఫ్ఘన్‌లో జాతుల, రాజకీయ గ్రూపుల ప్రభుత్వం ఏర్పడాలన్న ఆకాంక్షసహా పలు అంశాలపై రూపొందించిన డిక్లరేషన్‌ను భారత్, చైనా, రష్యా, పాక్ సహా పది సభ్య దేశాలు ఆమోదించడం, మరో 17 దేశాలు చర్చల్లో భాగస్వాములుగా ఉండటం శుభపరిణామం. ప్రపంచ జనాభాలో 42 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తూ, 30 లక్షల కోట్ల డాలర్ల జిడిపి కలిగివున్న ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాలలోని ఈ దేశాలు ఏకతాటిపైకి రావడం, నిలబడటం ప్రపంచ ప్రయోజనాలకు అవసరం. భారత్‌కు ఎరువుల సరఫరా పునరుద్ధరణ, విలువైన ఖనిజాలు, ఉత్పత్తులపై గతంలో విధించిన ఆంక్షల ఎత్తివేత, సరిహద్దు యాజమాన్యంపై ఒప్పందం, వాణిజ్యం, వీసాలు, విమానాల రాకపోకల పునరుద్ధరణ, చైనా పెట్టుబడులకు అనుమతి, టిబెట్‌లో మానస సరోవరాన్ని భారత యాత్రికుల కోసం తెరవడం, సొరంగాలు తవ్వే యంత్రాల సరఫరా%ౌ% తదితర అంశాలపై భారత్, చైనాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం ద్వైపాక్షిక పురోగతికి దోహదం చేసేదే. ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలకమని, మానవత్వానికే పెను సవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పాటువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వాసం, సున్నితత్వం ప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందుకు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీకరించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబంధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవన్న జిన్‌పింగ్ ఉద్ఘాటన అమెరికాకు మింగుడుపడనిదే. మనదేశం సంయమనంతో వ్యవహరిస్తున్నా%ౌ% అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే. అమెరికా ఏకపక్ష వైఖరిని, సామ్రాజ్యవాదాన్ని ప్రతీకార సుంకాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్న భారత్, చైనా, రష్యాల బంధం, బ్రిక్స్, ఎస్‌సిఒలు బహుళ ధ్రువ ప్రపంచానికి మార్గం సుగమం చేయడంతోపాటు ప్రపంచ శాంతికి, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం.

# నింగి నంటిన బంగారం ధరలు

**ముంబయి :**

భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.



# అమెరికా నుంచి నిలిచిపోయిన ఆర్డర్లు

### ఆగిన వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి

### ప్రమాదంలో నాలుగు లక్షల ఉద్యోగాలు

### దిక్కుతోచని స్థితిలో రొయ్య రైతులు

### ఇది మేల్కొలుపు కావాలి :రఘురాం రాజన్

**బిజినెస్ డెస్క్ :**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన అదనపు టారీఫ్‌ల ప్రభావం దేశంపై తీవ్రంగా పడుతోంది. బుధవారం ఉదయం నుండి 50 శాతం టారీఫ్‌లు అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ టారీఫ్‌లు అమలులోకి వచ్చిన 24 గంటల్లోనే (గురువారం ఉదయానికి) అనేక రంగాలు తీవ్ర కుదుపునకు గురయ్యాయి. టెక్స్‌టైల్, ఆభరణాలు, ఆటోమొబైల్, సముద్ర ఉత్పత్తులు, ఫర్నీచర్, తోలు, సిరామిక్స్, కెమికల్స్, కార్పెట్స్ తదితర రంగాలకు మన దేశం నుండి ఎగుమతులు నిలిచిపోయాయి ఈ రంగాలకు అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయినట్లు సమాచారం. గురువారం సాయంత్రానికి గుజరాత్ సూరత్, తిరుప్పూర్, నోయిడాలోని వస్త్ర పరిశ్రమలలో ఉత్పత్తి ఆగిపోయింది. అభరణాలు, వజ్రాల తయారీదారులు నిలిచిపోయిన స్టాక్ విక్రయాలపై దృష్టి పెట్టడంతో తాత్కాలికంగా తయారీని తగ్గించారు. ప్రత్యామ్నాయ మార్కెట్లు చూడాలని ఈ రంగాలకు చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే మాదిరి పరిస్థితి మరికొద్దిరోజులు కొనసాగితే దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదముందని అంచనా! కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు అధిక టారిఫ్‌లతో 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన ఎగుమతులపై ప్రభావం పడింది. రోజులు గడిచే కొద్దీ ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్తితి భారత్‌కు మేల్కొలుపు కావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. "ఏ ఒక్క వాణిజ్య భాగస్వామిపైనా ఎక్కువగా ఆధారపడ కూడదు. అమెరికా వాణిజ్యం, పెట్టుబడులు, ఫైనాన్స్ అన్నింటినీ ఆయుధంగా మలుచుకుంటోంది." అని ఆయన అన్నారు.

### రొయ్యలపై 60శాతం..

రొయ్యలపై ట్రంప్ అదనంగా 50 శితం టారీఫ్ విధిస్తే ఆచరణలో అది 60శాతానికి చేరింది. 50 శాతం టారిఫ్‌లకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలు చెల్లించాల్సి ఉండటమే దీనికి కారణం. రాష్ట్రంలో ఈ రంగంపై 40 లక్షల మందిదాకా ఆధారపడి ఉన్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రలోనే ఉన్నారు. అమెరికా టారిఫ్‌లతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని, దేశీయ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

### వస్త్రపరిశ్రమపై తీవ్ర ప్రభావం

అధిక టారిఫ్‌లు వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వస్త్ర పరిశ్రమ హబ్‌లుగా ఉన్న తిరుప్పూర్, సూరత్, నోయిడాలోని ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, అప్పారెల్ యూనిట్లలో వాటి యాజమాన్యాలు తయారీని నిలిపివేశాయి. అమెరికాలో భారత ఉత్పత్తులు పోటీపడే పరిస్థితి లేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఐఇఒ) అభిప్రాయపడింది. భారతదేశ ఎగుమతుల అవకాశాలను ఇకపై వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు దక్కించుకోవచ్చని పేర్కొంది. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో మూడో వంతు ఒక్క అమెరికాకు వెళ్తున్నాయి. అధిక టారిఫ్‌లు దాదాపు రూ.72వేల కోట్ల విలువ చేసే ఎగుమతులపై ప్రభావం చూపాయి.

### డైమాండ్ పాలిషర్ల ఆదాయం 30 శాతం పతనం : క్రిసిల్

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ డైమండ్ పాలిషర్ల ఆదాయం 28-30 శాతం పడిపోనుందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. రత్నాలు, ఆభరణాలపై విధించిన 50 శాతం సుంకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ పరిశ్రమ ఆదాయం 28-30 శాతం మేర క్షీణించి 12.50 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఆదాయం 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిశ్రమలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నాయని.. అధిక టారిఫ్‌లు మరింత దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది. భారతీయ పాలిష్డ్ డైమాండ్ పరిశ్రమ ఆదాయంలో 80 శాతం ఎగుమతుల నుంచే వస్తోందని.. అందులోనూ అమెరికా కీలక మార్కెట్‌గా ఉందని తెలిపింది.

### బంగ్లాదేశ్‌తోనూ పోటీ పడలేము : ఎఐపిసి

భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందనిపారిశ్రామిక వేత్తల సంఘం ఎఐపిసి ఆందోళన వ్యక్తం చేసింది. తమ క్లయింట్లు ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారని, ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు, ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఎఐపిసి హెచ్చరించింది.

### 6 శాతం దిగువకు జిడిపి.. : నొమురా

యుఎస్ చర్యలతో భారత జిడిపి అంచనాలు మించి పడిపోనుందని ఆర్థిక సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి ఏకంగా 5.8 శాతానికే పరిమితం కావొచ్చని జపాన్‌కు చెందిన ఫైనాన్సియల్ సంస్థ నొమురా విశ్లేషించింది.ఇంతక్రితం ఈ అంచనా 6.2 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఏకంగా 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. దీంతో పోల్చితే నొమురా అంచనాలు తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి.

### ఉద్యోగాలపై ప్రభావం ఇలా

అధిక టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే లక్షలాది ఉద్యోగాలు ఊడిపోవచ్చని వివిధ ఎజెన్సీలు అంచనా వేశాయి. ఒక్క టెక్స్‌టైల్ రంగంలోనే లక్ష నుంచి 1.50 లక్షల ఉద్యోగాలు పోవచ్చని విశ్లేషిస్తున్నాయి. అదే జరిగితే ఆయా కుటుంబాలపై పరోక్షంగా ఆధారపడిన ఇతర రంగాలు తీవ్ర ప్రభావితం కానున్నాయి.

అన్వేషణ నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# భారత్‌లో టెస్లాకు నిరాశ..!

**న్యూఢిల్లీ :**

అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ భారత్‌లో ఆశించిన మేర




ఆర్డర్లను పొందలేకపోయిందని సమాచారం. ఎలన్ మస్క్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీకి ఇప్పటి వరకు 600 ఆర్డర్లు మాత్రమే వచ్చాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్‌లో ఈ ఏడాది జులై మధ్యలో టెస్లా మోడల్ వై కార్‌ను 70,000 డాలర్లు (దాదాపు రూ.59 లక్షలు)కు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి 600 కంటే కొంచెం ఎక్కువ ఆర్డర్లు మాత్రమే వచ్చాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఇది కంపెనీ అంచనాల కంటే చాలా తక్కువ. ఈ సంవత్సరం 350-500 కార్లను షిప్ చేయాలని భావిస్తోంది. మొదటి బ్యాచ్ యూనిట్లు షాంగై నుంచి ఈ నెలలో ప్రారంభంలో రానున్నాయని తెలుస్తోంది. డెలివరీలు ముంబయి, ఢిల్లీ, పూణే, గురుగ్రామ్ నగరాలకు మాత్రమే పరిమితం చేసింది.

# బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తొలిసారి సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అయినటువంటి బంధన్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ స్కీమ్ బిఎస్ఇ 500 ఇండెక్స్‌లోని 21 రంగాల్లోని అగ్రశ్రేణీ మూడేసి చొప్పున కంపెనీలపై దృష్టితో పని చేస్తుందని పేర్కొంది. ఈ కొత్త ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది.







నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన శ్రీ శాలిహవన చక్రవర్తి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్, గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావుల ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు..



నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన శ్రీ శాలిహవన చక్రవర్తి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్, గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావుల ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు..





నకిరేకల్ పట్టణానికి చెందిన యానాల మల్లారెడ్డి గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన., గౌరవ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు










భారతమాతకు ధ్యాస విముక్తి కలిగించే పోరాటంలో..!!
తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు..!!
విప్లవ వీరులకు జోహార్లు..!!
భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు
అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సందర్భంగావారికి..
ఘన నివాళులర్పిస్తున్నాము..!!
మీ
సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు




















తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ కో–ఆర్డినేటర్, యువకుడు, ఉత్సాహవంతుడు, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆదుకునేటువంటి ముందుచూపుగల నాయకుడు, మిత్రుడు, శ్రేయోభిలాషి శ్రీ. నాగరిగారి ప్రీతమ్ అన్న గారి పుట్టినరోజును పురస్కరించుకొని ఈరోజు ఉదయం హైదరాబాదులో నాగరిగారి ప్రీతమ్ అన్న గారిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్–చైర్మన్, నేషనల్ ఐతీ. దీ= అంబేద్కర్ అవార్డు గ్రహీత–2018 డాక్టర్. మడికొండ శ్రీను, టీపీసీసీ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర చైర్మన్, దళితరత్న దబ్బేట రమేష్ గారు, టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్లు, దళితరత్న నత్తి కొర్నేల్, దళితరత్న అర్షం అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొజ్జం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్





**అన్వేషనేత్రం ప్రతినిధి**

శ్రీ నాగరిగారి ప్రీతం ఆన్న గారి జన్మదిన సందర్భగా హైదరాబాద్ మర్యాద పూర్వకంగా కలిసి గజమలతో సన్మనిచడం జరిగింది పుట్టినరోజు శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది లిఅరూరి సాంబయ్య ౹ూజజ స్టేట్ కన్వీనర్ ూజ డిపార్ట్మెంట్ ఈ కార్యక్రమంలో పత్తి కుమార్ , డబ్బేటా రమేష్, బందెల భద్రయ్య, హర్షం అశోక్ ,,నత్తి కోర్నెల్ ,తపెట్ల రాజు , వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నడికుడు వెంకటయ్య.. తదితరులు పాల్గొన్నారు.



## నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన బెల్లి జనార్ధన్ (రిటైర్డ్ ఆర్మీ) గారు గుండెపోటుతో మరణించగా వారి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన., ప్రజా గాయిని ఉద్దీపన ఎ డ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు







తెలంగాణ దళిత సింహం నీవే ప్రీతం అన్న ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని మీరు దళితుల పక్షాన నిలబడే ఏకైక అస్త్రం నీవే నీవే మా రాజు నీవే మా సైన్యం అన్న ఇలాంటి పుట్టినరోజులు మళ్లీ మళ్లీ జరుపుకొని నాలాంటి మాలాంటి ప్రజలందరినీ పైకి తీసుకొచ్చే నాయకుడిగా నిండు నూరేళ్లు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ బందెల రాజభద్రయ్య టి పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఎస్సీ విభాగం వర్ధన్నపేట నియోజకవర్గం.



తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ గౌ,, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి "వీ౹ూా మరియు అరుంధతీయ మేధావుల సంఘం" ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వాకేట్ శ్రీ నాగరం అంజయ్య,రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ శ్రీ బర్రె సుదర్శన్,శాలిగౌరారం వీజూా మందుల సైదులు, వెలుగు ఏపీఎం భాషపాక చంద్రశేఖర్, శ్రీ ఉట్కూరు సైదులు,గద్దపాటి వెంకన్న,దేవేందర్, పోకల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు, ??????



మీ
మాచర్ల సైదులు మాదిగ
వీ౹ూా జాతీయనాయకులు





నార్కెట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ 9 వార్డ్ మెంబర్ నడింపల్లి నరేష్ యాదవ్ గారి పెళ్లిరోజు సందర్భంగా నార్కెట్పల్లి మేనేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపొత్తుల భరత్ గారు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.





నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన చిర్రబోయిన నరేశ్ గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన.,ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు.



(సోమవారం) నాడు నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారు ప్రస్తావించారు.బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సాగునీరు అందించే కీలక ప్రాజెక్టు ఎప్పటికి వరకు పూర్తి ఐతుందని సంబంధిత మంత్రిగారిని అడిగారు... ముఖ్యంగా మా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట, చిట్యాల మండలాల్లో సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అనుకుంటున్నాము కాబట్టి ఈ ప్రాజెక్టును వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ ప్రాజెక్టు లో అతి ముఖ్యమైన మూసీ పై కట్టాల్సిన బ్రిడ్జ్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు..







# తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారి ఇంటి పైన మతోన్మాదులు బిజెపి నాయకులు దాడిని ఖండిస్తున్న

అర్వపల్లి మండల కేంద్రంలో తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా దీస్రా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడిన శాసనసభ్యుడు మందుల సామిల్ గారి పైన కేంద్ర సహాయ సహకార మంత్రి బండి సంజయ్ గారు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులుమతం పేరుతో తన ఇంటి పైన దాడి చేయించడం ప్రజాస్వామ్య ఉల్లంఘన చర్య.ఒక ఎమ్మెల్యే పైన ఇలా దాడి చేయడం అంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి. తన ఏర్పాటు చేసుకున్న వేదిక పైన బ్రాహ్మణ పురోహితులకు మాట్లాడిన మాటలు మాకు అర్థం కాలేదు అనే విషయం పైన ఎమ్మెల్యే మాట్లాడిన మాటలకు తను క్షమాపణ చెప్పినంక కూడా లెక్కచేయకుండా దాడి చేయడం జరుగుతుంది. చట్టాలన్న ప్రజాస్వామ్యం అన్న వెనుకబడిన వర్గాల ఎమ్మెల్యేలను లెక్కచేయకుండా భౌతిక దాడులకు పాల్పడుతున్న మతోన్మాదులను మరో బిజెపి నాయకుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన కేంద్ర సహాయ సహకార మంత్రి బండి సంజయ్ గారు మతం పేరుతో రెచ్చగొడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బండి సంజయ్ గారిని కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలి.రామ జన్మభూమి అయిన అయోధ్య మందిరంలోకి దేశానికి మొదటి పౌరురాలైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మానుకు గుడిలోనికి రానీయనప్పుడు,సంగీత విధ్వంసకారుడు ఇళయరాజాను గుడిలోకి రానీయనప్పుడు, బైరి నరేష్ అన్న పైన కూడా దాడి చేయడం జరిగింది, నాగర్ కర్నూల్ లో కుమ్మర గ్రామంలో మతం పేరుతో పసిగందు ప్రాణం తీయడం జరిగింది.అప్పుడు ఎక్కడ పేరు ఈ బిజెపి నాయకులు అంతా, ఒక బ్రాహ్మణ పురోహితుని ఒక మాట అన్నందుకే ఎమ్మెల్యే ఇంటిపైన దాడి చేశారు అంటే, మా బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీలు అంటే మీకు లెక్క లేదని అర్థం కదా. బిజెపి దృష్టిలో మా బహుజనులకు ఆత్మగౌరవం లేదు,మీ బ్రాహ్మణులకు ఆత్మగౌరవం ఉంది.శాసనసభ్యులు ఇంటిపై దాడి చేసిన నాయకుల పైన మతోన్మాదుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని లేదా ఎమ్మెల్యే గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఇకనుండి మా బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనారిటీ ప్రజల పైన ఎక్కడ దాడి జరిగినా ఏ పదవులలో ఉన్న నాయకులపై దాడి జరిగిన బహుజన సమాజ్ పార్టీని అండగా ఉంటుంది,ఖండిస్తామని తెలియజేస్తున్నాను. మా బిడ్డలు ఎక్కడున్నా ఒక తాటి మీకు వస్తాం కలుస్తాం.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షుడు వేముల లక్ష్మణ్ గారు, ప్రధాన కార్యదర్శి ఇందనూరు యాదగిరి గారు, అరపల్లి మండల అధ్యక్షులు శతకోటి గారు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

ఎర్ర రాంబాబు
దీస్రా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు




వార్డు మెంబర్

## ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గా పోలిశెట్టి వెంకటేశ్వర్లు



**నేరేడుచర్ల:-మార్చి 23 అన్వేషనేత్రం**

నేరేడుచర్లకు చెందిన పోలిశెట్టి వెంకటేశ్వర్లుమోటివేషనల్ స్పీకర్గా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు.నల్గొండ లోని ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన కార్యక్రమంలో నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ నూనె సుదర్శన్ చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్గా సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ మరియు నా రీసెల్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమరి బాధ్యతగా సమాజానికి ఉపయోగపడే ట్రైనింగ్స్ ఇస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రీజియన్ 2 ప్రెసిడెంట్ కోట్ల సాయికిరణ్, కోటా సరిత నారాయణ కవిత, గూడూరు అంజిరెడ్డి, వీరవెల్లి శ్రీలత, హర్షిత, , రవీంద్ర చారి, బాలు, సరిత మొదలగు ట్రైనర్లు పాల్గొన్నారు.యువతకి ప్రేరణ కలిగించి వారి లక్ష్యాలు సాధించే విధంగా జ్ఞాన నైపుణ్యాలు అందించడం, సమాజ సేవతో దేశాభివృద్ధిలో పాల్గొనడం తన కర్తవ్యం అని తెలియజేశారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన 30 ట్రైనర్లు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గురుజీ గంపా నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మఠంపల్లిలో జరగబోయే సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఐదవ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి .

నేరేడుచర్ల ఆర్టిఐ మండల అధ్యక్షులు నందిపాటి గురవయ్య. :



**నేరేడుచర్ల:-మార్చి 23 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 ఐదవ రాష్ట్ర మహాసభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రాష్ట్రసమాచార కార్యకర్తలు, అధికారులు, సామాజికవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు హాజరుకానున్నారు. ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం దాని విధివిధానాలు, లోకాయుక్త ,మానవ హక్కులు మొదలైన వాటిపై వివరణ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి మన నేరేడుచర్ల ఆర్టిఐ కార్యకర్తలు - సామాజిక కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నేరేడుచర్ల మండలం సమాచార హక్కు రక్షణ చట్టం -2005 అధ్యక్షులు నందిపాటి గురవయ్య తెలిపారు.

## నీటి పొదుపు తోనే భవిష్యత్ తరాలకు భవిష్యత్తు ఉంటుంది

ప్రధానోపాధ్యాయులు బట్టు మధు



**నేరేడు చర్ల: మార్చి 23 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మండల కేంద్రంలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.నీటిని పొదుపుగా వాడితేనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని, నీటి సంరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయొద్దన్నారు నీటి సంరక్షణలో అందరు పాల్పంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం జానకి రాములు ఆర్ శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి నాగమణి అఫ్రూన్ ఎన్ వి బాలు రామ్మూర్తి బాలు లాలు సాహెబ్ పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆసంపెల్లి నరేష్


ఈరోజు తెలంగాణ రాష్ట్ర రాజ కార్పొరేషన్ చైర్మన్,గౌ "శ్రీ,నాగరిగారి ప్రీతం అన్నగారి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ చెంగిచర్ల వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పూల మొక్కను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చెన్నూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ ఆసంపెల్లి నరేష్ గారు

మీ
ఆసంపెల్లి నరేష్
సెల్ చైర్మన్
చెన్నూర్ నియోజకవర్గం
















RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ — తెలుగు దినపత్రిక

## ఆట



# మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారు: కైఫ్




**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సపోర్ట్ స్టాఫ్‌పై ఆ జట్టు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఆర్‌సీబీలో కొత్త శకం మొదలైందని, అక్కడ ఆటగాళ్లను కాకుండా మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారని తెలిపాడు. జట్టులోని ప్రతి ఆటగాడితో ఫలితాన్ని రాబడుతున్నారని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా మార్చి 28 ఈ మ్యాచ్ జరగనుంది. అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ ఆర్‌సీబీ జట్టును విశ్లేషించాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో అర్థం కావడం లేదని, అతని కోసం దేవదత్ పడిక్కల్‌ను పక్కనపెడుతారా? అనేది చూడాలన్నాడు.**

'బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పిచ్.. బంతి బ్యాట్ మీదకు వచ్చేలా ఆడేవారికి, షాట్ మేకింగ్‌ను ఇష్టపడేవారికి, ఫాస్ట్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే బ్యాటర్లకు బాగా సహకరిస్తుంది. వెంకటేష్ అయ్యర్ వేగంగా వచ్చే బంతులను ఆడేందుకు ఇష్టపడతాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ తుది జట్టులో తీవ్రమైన పోటీ ఉంది. వెంకటేష్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో నాకు తెలియదు. గత సీజన్‌లో దేవదత్ పడిక్కల్ చాలా బాగా రాణించాడు. పడిక్కల్, రజత్ పాటిదార్, విరాట్ కోహ్లీతో పాటు కోచ్‌ల గురించి మాట్లాడితే.. వారు జట్టులో ఒక అద్భుతమైన వాతావరణాన్ని సృష్టించారు. టీమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ వంటి ఆటగాళ్లకు నిర్దిష్టమైన పాత్రలను అప్పగించారు. వారు కూడా మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఆర్‌సీబీ కోచ్‌లు ఇప్పుడు కొత్త ఆటగాళ్లను తయారు చేస్తున్నారు. అదే ఆ జట్టులో కనిపిస్తున్న ప్రధాన మార్పు. ప్రధాన బౌలర్ హాజెల్ వుడ్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆరంభంలో ఆర్‌సీబీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. కానీ ప్రస్తుత కోచింగ్ స్టాఫ్ ఎవరిని జట్టులోకి తీసుకువచ్చినా వారి నుంచి ఆశించిన ఫలితాన్ని రాబడుతున్నారు. గత సీజన్‌లో ఆరు, ఏడు సార్లు ప్రత్యర్థి జట్లను 150 పరుగుల లోపే కట్టడి చేశారు. ఇలా గతంలో ఎన్నడూ జరగలేదు. సుయాష్ వంటి ఆటగాడికి పెద్దగా అనుభవం లేకపోయినా.. అతని నుంచి మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు రాబట్టారు. కృనాల్ పాండ్యా తన బౌలింగ్‌తో మ్యాచ్‌లు గెలిపించాడు. రీప్లేస్‌మెంట్‌గా ఎవరు వచ్చినా వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబడుతున్నారు. ఆటగాళ్లు తమ సామర్థ్యానికి మించి రాణించేలా ఆర్‌సీబీ కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారు.ఆర్‌సీబీ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను ఆడించాలనుకుంటే ఒక పేసర్‌ను వదులుకోవాల్సి వస్తుంది. ఎందుకంటే లివింగ్ స్టోన్ వంటి ఆల్‌రౌండర్‌ను ఆర్‌సీబీ వదిలేసింది. కాబట్టి ఆరంభంలో కృనాల్, సుయాష్ మాత్రమే తుది జట్టులో ఉంటారని నేను అనుకుంటున్నా. ఈ ఇద్దరి బౌలింగ్‌లో మంచి నియంత్రణతో పాటు కచ్చితత్వం ఉంది. ఇద్దరూ తెలివైన బౌలర్లుగా మారారు. ఈసారి కూడా వారిపై చాలా బాధ్యత ఉంటుంది. జోష్ హాజెల్ వుడ్ స్థానంలో న్యూజిలాండ్ పేసర్ జాకోబ్ డఫీని ఆడించాలి.



# వెస్టిండీస్ ఔట్ !

ఇటీవల టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీ ముగిసిన వెంటనే వన్డే క్రికెట్ సందడి మొదలైంది. బంగ్లాదేశ్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా పులులు అద్భుత ప్రదర్శన చేశాయి. నిర్ణయాత్మకమైన చివరి వన్డేలో 11 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 2–1తో సొంతం చేసుకున్నాయి. ఈ గెలుపు బంగ్లాదేశ్ ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, 2027 వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ రేసులో ఆ జట్టును ముందు వరుసలో నిలబెట్టింది.బంగ్లాదేశ్ సాధించిన ఈ విజయంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, బంగ్లాదేశ్ 10వ స్థానం నుంచి 9వ స్థానానికి ఎగబాకగా, వెస్టిండీస్ జట్టు 9 నుంచి 10వ స్థానానికి పడిపోయింది. 2027 వన్డే ప్రపంచకనప్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం ఇస్తున్నాయి. ఆతిథ్య దేశాలుగా ఈ రెండు జట్లు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన ఎనిమిది జట్లు ర్యాంకింగ్స్ ఆధారంగానే ప్రవేశిస్తాయి.వెస్టిండీస్ జట్టు 2027 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే టాప్–10లో కొనసాగడం తప్పనిసరి. కానీ, ప్రస్తుతం బంగ్లాదేశ్ జోరు చూస్తుంటే కరేబియన్ జట్టుకు కష్టాలు తప్పేలా లేవు. రాబోయే వన్డే మ్యాచుల్లో వెస్టిండీస్ ఓడిపోతే, ఆ జట్టు క్వాలిఫికేషన్ రేసు నుంచి పూర్తిగా తప్పుకోవాల్సి వస్తుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ — తెలుగు దినపత్రిక




## సినిమా
CINEMA




# నాలుగు గంటల సినిమా.. దమ్ముండాల్సిందే

రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధార్ తెరకెక్కించిన 'ధురంధర్ 2: ద రివెంజ్' చిత్రంపై టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ సినిమా చూసిన జక్కన్న ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. నాలుగు గంటల సినిమా తీయాలంటే దమ్ముండాలని పేర్కొన్నారు. ఈ చిత్రం మొదటి భాగం కంటే స్కేల్ మరియు ఎమోషన్ పరంగా అద్భుతంగా ఉందని, తనకు 'ధురంధర్ 1' అంటే చాలా ఇష్టమని కానీ సీక్వెల్ దానిని మించిపోయిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ముఖ్యంగా 4 గంటల సుదీర్ఘ నిడివి ఉన్నప్పటికీ, ప్రేక్షకులను సీటు నుంచి కదలకుండా చేయడంలో దర్శకుడు ఆదిత్య ధార్ విజయం సాధించారని, ఇది ఒక గొప్ప సాహసమని రాజమౌళి కొనియాడారు. రణవీర్ సింగ్ నటనను ప్రస్తావిస్తూ, షెడ్ లో చెల్లెలితో వచ్చే సన్నివేశం ఒక 'మాస్టర్‌క్లాస్ ఇన్ యాక్టింగ్' అని, హమ్జా మరియు జస్కీరత్ పాత్రల్లో ఆయన మెస్మరైజ్ చేశారని అభినందించారు. అలాగే ఆర్. మాధవన్ దేశం నిస్సహాయతను తన నటనతో అద్భుతంగా పండించారని రాజమౌళి ప్రశంసించారు.సినిమాలోని రైటింగ్, మ్యూజిక్, వరల్డ్ డిజైన్ వంటి సాంకేతిక అంశాలు కూడా అద్భుతంగా కుదిరాయని ఆయన వెల్లడించారు. మరోవైపు ఈ భారీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద కూడా సునామీ సృష్టిస్తోంది,



# సర్కే చునార్ తేరి సర్కే' పాట వివాదం

### నోరా ఫతేహిపై ముస్లిం సంస్థ ఫత్వా జారీ

కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహీ ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు.



# నితిన్ మళ్లీ గాడిలో పడేనా?

టాలీవుడ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ఎ÷–లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది.రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా, కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434